# ఇంజినీరింగ్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపిన ఓరియంటేషన్ కార్యక్రమం




చౌటకూర్ ఆగస్టు 05 (మనం న్యూస్) చౌటకూర్ మండల్ సుల్తాన్పూర్,జేఎన్టీహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సుల్తాన్పూర్లో 2026-27 విద్యా సంవత్సరానికి బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళాశాల అధికారులు విద్యార్థులకు ఆహ్వానం పలికి విద్యా విధానం, కళాశాల నియమ నిబంధనలు, అకాడమిక్ కార్యకలాపాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, హాస్టల్ సౌకర్యాలు, ప్లేస్మెంట్ అవకాశాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి ఎన్., ఐఏఎస్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, సామాజిక బాధ్యతతో విద్యను అభ్యసించి దేశాభివృద్ధికి తోడ్పడే సమర్థులైన ఇంజినీర్లుగా ఎదగాలని సూచించారు.జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ వి. చైతన్య రెడ్డి, ఐపీఎస్ మాట్లాడుతూ, సాంకేతిక విద్యతో పాటు నైతిక విలువలు, సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని, బాధ్యతాయుత పౌరులుగా సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.జేఎన్టీయూహెచ్ రెక్టర్ డా. ఆర్. దామోదరం మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం కల్పిస్తున్న విద్యా, పరిశోధన అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

జేఎన్టీయూహెచ్ యూసీఈఎస్ ప్రిన్సిపాల్ డా. ఎం. సునీతా రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు అకాడమిక్ ప్రతిభతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సుల్తాన్పూర్ ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాథ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యా విధానం, క్రమశిక్షణ, పరిశోధన, ప్లేస్మెంట్ అవకాశాలు, ఇన్నోవేషన్, స్టార్టప్లపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి కళాశాలకూ, తల్లిదండ్రులకూ మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. వై. రఘువేందర్ రావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మనం
https://www.manamepaper.com/clip/286629
Medak 6-8-2026)

వార్త

06 Aug 2026 - Page 4

# కళాశాల జీవితం ఓ గొప్ప అనుభవం

**-నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఏఎస్పీ చైతన్యరెడ్డి**



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏఎస్పీ చైతన్యరెడ్డి దృశ్యం

**చౌటకూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
కళాశాలజీవితం ఓ గొప్ప అనుభవమని, ఇంజనీరింగ్ విద్య కేవలం డిగ్రీ సాధించేందుకు పరిమితం కాకుండా జీవితంలో ఎన్నో విలువైన విషయాలను నేర్పిస్తుందని నారాయణఖేడ్ సబ్‌కలెక్టర్ ఎస్.ఉమా హారతి, ఏఎస్పీ బి.చైతన్యరెడ్డి అన్నారు. సుల్తాన్ పూర్ జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ ఎస్.విశ్వనాథరాజు అధ్యక్షతన నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమానికి సబ్ కలెక్టర్, ఏఎస్పీలు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. కళాశాలలో చదువుతున్న నాలుగేళ్ల కాలంలో విద్యార్థులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం, వాటికి బాధ్యత వహించడం, సమస్యలను పరిష్కరించడం, వైఫల్యాలను ఎదుర్కొని తిరిగి నిలబడటం లాంటి అనేకవిషయాలను నేర్చుకుంటారని తెలిపారు. విద్యార్థులను ప్రేరేపించడమే కాకుండా, కళాశాల తమకు ఎదురైన అనుభవాలను పంచుకోవడానికి వచ్చామన్నారు. ఇప్పటివరకు విద్యార్థుల జీవితంలో చాలా నిర్ణయాలను తల్లిదండ్రులే తీసుకున్నారన్నారు. కళాశాలలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు సొంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. నాలుగేళ్ల అనంతరం విద్యార్థుల్లో వ్యక్తిగతంగా, సామాజికంగా, వృత్తిపరంగా ఎంతోమార్పు వస్తుందన్నారు.

కళాశాల జీవితంలో ఏర్పడే స్నేహాలు ఎంతో ప్రత్యేకమైనవి ఉమాహారతి, చైతన్యరెడ్డిలు గుర్తుచేశారు. విద్యార్థులు కళాశాలలో మంచి స్నేహితులను సంపాదించుకోవాలని, అలాంటి స్వచ్ఛమైన స్నేహబంధాలను ఎప్పటికీ కోల్పోవద్దని సూచించారు. కళాశాలలో వివిధరంగాలను అన్వేషిస్తూ ముందుకు సాగితే క్రమంగా తమలక్ష్యం ఏమిటో అర్థమవుతుందన్నారు. లక్ష్యం స్పష్టమైనతర్వాత మాత్రం దానిని సాధించేందుకు కళాశాలనుంచే కృషి ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. జెఎన్టీయుహెచ్ రెక్టార్ దామోదరం, కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథరాజు, వైస్‌ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ సునీతారెడ్డిలు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో వివిధవిభాగాల హెచ్‌ఓడీలు శైలజ, రజనేష్, బేబి శాలిని, శ్వేత, జోగిపేట సిఐ అనిల్‌కుమార్, ఎస్ఐ నల్లా విశ్వజన్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

Scan to Read Full Paper

# జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్‌లో ఘనంగా ఓరియంటేషన్

■ బీటెక్ తొలి సంవత్సరం విద్యార్థులకు ప్రముఖుల మార్గదర్శనం






జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

చౌటకూర్, ఆగస్టు 5 (ఆంధ్రప్రభ): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సుల్తాన్‌పూర్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి బీటెక్ తొలి సంవత్సరం విద్యార్థుల కోసం బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొని కళాశాల ప్రాంగణాన్ని సందడిగా మార్చారు. ఈ సందర్భంగా కళాశాల అధికారులు విద్యార్థులకు విద్యా విధానం, అకాడమిక్ క్యాలెండర్, కళాశాల నియమ నిబంధనలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, హాస్టల్ సౌకర్యాలు, ప్లేస్‌మెంట్ అవకాశాలు, పరిశోధన, ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎస్.ఉమాహారతి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, సామాజిక బాధ్యతతో విద్యను అభ్యసించి దేశాభివృద్ధికి తోడ్పడే ఉత్తమ ఇంజినీర్లుగా ఎదగాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ బి.చైతన్య రెడ్డి, ఐపీఎస్ మాట్లాడుతూ సాంకేతిక విద్యతో పాటు నైతిక విలువలు, సైబర్ భద్రత, డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తలు, బాధ్యతాయుత ప్రవర్తనపై అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూహెచ్ రెక్టర్ డా. ఆర్. దామోదరం మాట్లాడుతూ విశ్వవిద్యాలయం కల్పిస్తున్న విద్యా, పరిశోధన అవకాశాలను సద్వినియోగం చేసుకుని కొత్త ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలని, సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కోరారు. జేఎన్‌టీయూహెచ్ యూసీఈఎస్ ప్రిన్సిపాల్ డా.ఎం.సునీతా రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు అకాడమిక్ ప్రతిభతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.విశ్వనాథ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి కళాశాలకూ, తల్లిదండ్రులకూ మంచి పేరు తీసుకురావడంతో పాటు సమాజానికి ఉపయోగపడే ఇంజినీర్లుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.వై.రాఘవేందర్ రావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

2026-08-06 | Medak | Page 10
Source: epaper.prabhanews.com